అది 1838వ సంవత్సరం. ఫిబ్రవరి మొదటివారం.

సౌత్ లండన్‌లోని బేర్‌హిండ్ లేన్ ప్రాంతం.

నిశాకన్య, చిక్కటి చీకటి తెరల మధ్య జీవరాసుల్ని నవ్వింటిని తన కౌగిట్లోకి తీసుకుంటున్న సమయం. నింగిలోని చుక్కల పందిరిలో తారకలు మిణుకుమిణుకు మంటున్నాయి. దూరంగా ఎక్కడో, ఒక కుక్క పెద్దగా రోదిస్తున్నది.

ఆ సమయంలో.

జేన్ అల్సాప్ తన ఇద్దరు సిస్టర్స్‌తో మాట్లాడుతూ బెడ్ మీద కూర్చొని ఉంది.

ఆమె తండ్రి తన గదిలో నిద్రపోతున్నాడు.

"అక్కా! నువ్వేసుకున్న గౌన్ ఎంత బాగుందో తెలుసా?

ఈ డ్రస్‌లో నువ్వెంతో అందంగా ఉన్నావు.

ఆ మాటలు జేన్‌కు ఎంతో సంతోషాన్ని కలిగించాయి. ఇదే మాట ఆ రోజు సాయంత్రం తన బోయ్ ఫ్రెండ్ రాబర్ట్స్ కూడ అన్నాడు. అతడి విషయం గుర్తుకురాగానే ఆమె మనస్సు తీయని తలపులతో నిండి పోయింది.

సడన్‌గా... పెద్దగా తలుపు తట్టిన చప్పుడు.

'ఇంతరాత్రి వేళ ఎవరబ్బా?' జేన్ డోర్ దగ్గరకు వెళ్ళి తలుపు తీసింది.

గుమ్మంలో ఒక ఆగంతకుడు కనిపించాడు.

అతడి ముఖం స్పష్టంగా కనిపించటం లేదు.

"నేనొక పోలీస్ ఆఫీసర్ని! ఈ మధ్య ఒక సైతాన్ ప్రజలను భయభ్రాంతుల్ని చేస్తున్నాడు. ఈ స్ట్రీట్‌లోనే అతడ్ని మేము పట్టుకున్నాం. దయచేసి ఒక కాండిల్ తీసుకురండి" అతడి మాటలు కొద్దిగా కటువుగా ఉన్నట్లు అనిపించాయి జేన్‌కు.


లోపలకు వెళ్ళి కాండిల్‌తో తిరిగి వచ్చిందామె.

కాని ఆశ్చర్యంగా గుమ్మంలో వ్యక్తి కనిపించలేదు.

'ఇంతలోనే ఎక్కడికి వెళ్ళుంటాడు?' జేన్ ఆసక్తిగా బయటకు వచ్చింది. బయట చీకటిగా ఉండటంతో, కాండిల్ వెలుతురులో అంతా అస్పష్టంగా కనిపిస్తున్నాయి. అకస్మాత్తుగా ఇంటి పక్కనే ఉన్న ఎత్తైన గోడమీద నుండి పెద్ద పక్షిలాంటి దేదో ఆమె మీదకు దూకింది. ఆ ఆకారం జేన్‌ను గట్టిగా పట్టుకొని గొంతు నొక్కసాగింది.

ఆమెకు ఊపిరి ఆడటం లేదు.

నిస్సహాయంగా పట్టుదొరకని ఆకారంతో పోరాడసాగింది.



# ఇంటిమీద సైతాన్

ఆ ఆకారం జేన్ అందమైన గౌనును ముక్కలు చేసేసింది. దాంతో ఆమె నగ్నంగా తయారైంది. హిమవన్నగాలను బోలి, మరులు గొలిపే ఆమె పాలిండ్లను నిర్దాక్షిణ్యంగా నలిపివేస్తున్నాయి ఏవో చేతులు. ఆ స్పర్శకు ఒంట్లోంచి రక్తంతోడేస్తున్నంత బాధ. మెట్ల మీద పడిపోయిన జేన్ శరీరాన్ని అణువణువుగా ఆస్వాదిస్తున్నది ఆ ఆకారం.

ఆమెకు తను నరకంలో ఉన్నానేమోనన్న భ్రాంతి కలుగుతోంది.

సెక్స్ ఆమెకు కొత్త కాకపోయినా, ఇం భయంకరమైన రాక్షస రతిని ఆమెన్నడూ ఎరగదు. శరీరం అగ్ని జ్వాలల మధ్య ఉన్నట్లు మంట. 'ఎంత జరుగుతున్నా ఎవరూ రారేం? ఓ గాడ్! ఇవే ఆఖరి క్షణాలా?'

ఆమె హృదయం ఆక్రోశిస్తున్నది. ఎవరకు అతి కష్టం మీద పట్టు సడలించుకొని ఆకారం వంక చూసింది.

భయంతో ఆమె గుండెలు అవిసి పోయ్యాయి.

ఆ ఆకారం కండ్లలోంచి నీలిరంగు మెరుపులు వస్తున్నాయి. నోట్లోంచి ఎనుపు, నారింజరంగు మంటలు నాల్కలు చాస్తున్నాయ్.

పిచ్చిగా, వెర్రిగా కేకలు వేసింది జేన్. అంతవరకు సహకరించని ఆమె గొంతు నిశిరాత్రిలో వికృతంగా మార్మోగింది. ఆ కేకలు వీధిలోని వాళ్ళందరికీ వినిపించాయి. దఢాలున తలుపులు తెరుచుకొని అందరూ బయటకు వచ్చారు. జేన్ ఫాదర్, సిస్టర్స్ కూడ ఒక్క పరుగులో బయటకు వచ్చారు.

వికృతంగా నవ్వి, ఆ ఆకారం అదృశ్యమై పోయింది. జేన్‌ను వెంటనే హాస్పిటల్లో చేర్పించారు. ఆమె తిరిగి నడవటానికి వారం రోజులు పట్టింది.

కొద్ది రోజుల తరువాత.

కొంత మంది పోలీసులు సౌత్ లండన్ లోని 'బార్నెస్ కామన్' ప్రాంతం గుండా వెళుతున్నారు. హఠాత్తుగా వారి తలలు మీదుగా ఒక పెద్ద దయ్యపు ఆకారం ఎగిరి వెళుతున్నట్లు అనిపించింది. తల పైకెత్తి ఆ డైరెక్షన్‌లో చూసిన ఒక పోలీస్ "అదుగో సైతాన్! ఆ బిల్డింగ్ మీద ఉన్నాడు" అంటూ పెద్దగా అరిచాడు.

ఆ సైతాన్‌ను చూసి పోలీసులు భయపడి పోయారు. అతడి కళ్ళ నుండి నీలిరంగు మెరుపులు నోట్లోంచి మంటలు వస్తున్నాయి. ఒక కానిస్టేబుల్ గన్ ఎయిమ్ చూసి సైతాన్ మీదకు కాల్చాడు. వెంటనే అతడు మాయ

మహావాది

మయ్యాడు. పోలీసులు ఈ రెండు సంఘటనలను గురించి దర్యాప్తు మొదలు పెట్టారు. పోలీసులు ఈ రెండు సంఘటనలను గురించి

దర్యాప్తు మొదలుపెట్టారు. సైతాన్, లండన్‌లో తరచుగా ప్రత్యక్షమవటం మొదలు పెట్టాడు. గాలిలో అతడు ఎంత ఎత్తుకైనా ఎగురుతూండటంతో; ప్రజలతడికి 'స్ప్రింగ్ హేల్డ్ జాక్' అని పేరు పెట్టారు.

లండన్‌లో మరో రోజు.

ఒక బిజినెస్ మేన్ కూతురైన 'లూసీ స్కేల్స్' తన చెల్లెలుతో కలసి 'గ్రీన్ డ్రాగన్' స్ట్రీట్‌లోంచి వెళుతున్నది. వీధంతా నిర్మానుష్యంగాఉంది. అయితే ఆ ప్రాంతమంతా ఆమెకు పరిచయమైనదే కావటంతో నిర్భయంగా సాగుతున్నది లూసీ. సడన్‌గా ఒక పెద్ద గబ్బిలం లాంటి ఆకారం ఆమె ముందు ప్రత్యక్షమయింది. భయంతో లూసీకి గొంతు పెగల్లేదు. నోట్లోంచి అతడు మంటలు గక్కుతున్నాడు. ఆ దృశ్యం చూసి ఆమెకు గుండె పగిలినట్లనిపించింది. 'కెవ్' మంటూ కేకపెట్టింది.

కళ్ళ నుండి మెరుపులు రాలుస్తూ, ఆమె మొఖం మీదకు మంటలు విమ్మాడు సైతాన్. ఆ వేడికి ఆమె మొఖం కొంతవరకు కాలిపోయింది. బాధతో వెర్రి కేకలు పెట్టింది. లూసీకి స్పృహ తప్పటంతో తర్వాతేం జరిగిందో ఆమెకు తెలీదు. ఈ దుర్ఘటనలో ఆమెకు కంటి చూపు పూర్తిగా పోయింది. *1850* నుండి *1860* మధ్యకాలంలో ఈ సైతాన్ గ్రేట్ బ్రిటన్‌లో పలిచోట ప్రత్యక్షమయ్యేవాడు. రాత్రి ఏడు గంటల నుండి అర్ధరాత్రిదాక కనబడుతుండేవాడు. అన్ని ప్రాంతాలకన్నా ఎక్కువగా మిడ్‌లాండ్స్ ప్రాంతంలో సంచరించేవాడు. ఎక్కువగా స్త్రీలను హింసించేవాడు. అతడి బాధ బ్రిటిషు ప్రభుత్వం *1860–1870* మధ్య కాలంలో అతడ్ని పట్టుకోవటానికి ఆర్మీని నియమించింది. సైనికులు చుట్టు ముట్టుతుండగా అందరికళ్ళ ముందే అతడు మాయమై పోయేవాడు.

## హనుమంత కాయలు

*1877*లో ఒకసారి.


లింకన్‌షైర్‌లో సైతాన్ కనిపించినట్లుగా సైన్యానికి వార్తవచ్చింది. సైనికులు తుపాకులు గురిపెట్టి సైతాన్‌నుసమీపించారు.

ముందుకు వస్తున్న సైనికులను చూసి సైతాన్ భయంకరంగా అరిచాడు. అతడి కళ్ళు విస్ఫులింగాల్లా ఉన్నాయి. నోట్లోంచి జ్వాలలను సైనికుల మీదకు ఊదాడు. కాని వాళ్ళు చలించలేదు. అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకు కదిలారు. సైతాన్ వాళ్ళను తప్పించుకోటానికివెనక్కు అడుగులు వేసాడు. కొద్ది అడుగుల తర్వాత అతడికి పెద్ద గోడ అడ్డం వచ్చింది. అటు ఇటు చూసాడు.

# GHOST STORY

అతడి ఆట కట్టిందని భావించి సైనికులు ఒక్కసారిగా సైతాన్ మీద కాల్పులు జరిపారు. దాదాపు *56* బుల్లెట్లు అతడి శరీరంలోని అన్ని భాగాల నుండా దూసుకు పోయ్యాయి. చిత్రంగా, పల్చటి తెరగుండా దూసుకుపోయినట్లుగా అవి సైతాన్ గుండా బయటకు వచ్చి వెనక ఉన్న గోడకు రంధ్రాలు పడ్డాయి. వెంటనే మాయమయ్యాడు సైతాన్.

ఈ సంఘటన తరువాత అతడు సైనికుల వెంట పడ్డాడు. వందల కొద్ది సైనికుల మీద సడన్‌గా దాడిచేసి వాళ్ళ ముఖాలను కాల్చేసేవాడు. చాలాసార్లు అతడు ఆర్మీ కంటోన్మెంట్సులో అబ్జర్వేషన్ టవర్ల మీద విశ్రాంతి తీసుకుంటూ కనిపించేవాడు. జాక్‌గా పలవబడే ఈ సైతాన్ చివరిసారిగా *1904*లో ఒకసారి లివర్‌పూల్‌లోని ఎవర్టన్ ప్రాంతంలో కనిపించాడు. అందరూ చూస్తుండగా అతడు ఇళ్ళ కప్పుల నుండి నేల మిదికి దూకి, మళ్ళీ ఇళ్ళ మిదకు ఎగిరాడు. అంతే! తర్వాత మళ్ళీ ఎవరికీ కనిపించలేదు.




నాకు గ్రీటింగ్ కార్డు ఇచ్చాడు అన్నయ్య ఇంటి కొస్తూనే. అది ముందే చింపి ఉంది. కార్డు మీద ఒక ఆడ చేతిపై మగ చెయ్యి! పక్కనవే రోజా పువ్వు! మేటర్ చదివాను—

"ప్రియాతి ప్రియమైన రవిచంద్రగారికి—

మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు! ఈ సంవత్సరమైనా నన్ను నన్నుగా గుర్తించి స్వీకరిస్తారని ఆశిస్తూ..

సదా మీ ప్రేమను కోరుతున్న—

మీ


— గాయత్రి.

దాన్ని చదివిం తర్వాత నాకు మతి పోయింది. నాకు గర్ల్ ఫ్రెండ్సెవ్వరూ లేరే! మరి ఎవరు రాసారబ్బా? నా బుర్రకు అంతు చిక్కలేదు. ఇంట్లో నేనేం చెప్పినా వినకుండా ముక్క చివాట్లెట్టారు.

మర్నాడు కాలేజీ కొస్తూనే శేషు కనబడ్డాడు. వాణ్ని ఆరా తీసాను. వాడు వాడికేమీ తెలీదని చెప్పి, గుంభనంగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు. అప్పుడు నాకు గుర్తుకొచ్చింది—

క్రితం సంవత్సరం నేను ఓ అమ్మాయి పేరుతో శేషుని ఏడిపించాలని గ్రీటింగు కార్డు వాళ్ళ ఇంటికి పోస్ట్ చేశాను. వాడు నా దగ్గర దాని ప్రసక్తి తేలేదు— అది అందిందని. కాపీ, ఇన్నాళ్ళూ దాచుకొని, దాన్ని నా మీదే ప్రయోగించాడు వాడు.

— బి.వెంకటశివభార్గవ.




ఏమే! సుశీలా! మనమ్మాయికి అన్నీ నీ బుద్ధులే వచ్చాయే!

ఏమనుకున్నారండి అది ఎంతైనా నా కూతురు కదా!